:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో - 30.06.2021 ::

:: రచన :- శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు = గానం :- శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ ::

**01.** పల్లవి : ఇదె శిరసు మాణిక్య మిచ్చి పంపె నీకు నాకె ।
అదనెఱిగి తెచ్చితిని అవధరించవయ్యా ॥ ॥ ఇదె శిరసు ॥

**02.** చరణం : రామ నిను బాసి నీరామ నే చూడగ నా - ।
రామమున నిను పాడె రామ రామ యనుచు ।
ఆ మెలుత సీతయని యపుడునే తెలిసి ।
నీ ముద్ర ఉంగరము నే నిచ్చితిని ॥ ॥ ఇదె శిరసు ॥

**03.** చరణం : కమలాప్తకులుడ నీ కమలాక్షి నీ పాద ।
కమలములు తలపోసి కమలారి దూరె ।
నెమకి యాలేమను నీ దేవియని తెలిసి ।
అమరంగ నీసేమమటు విన్నవించితిని ॥ ॥ ఇదె శిరసు ॥

**04.** చరణం : దశరథాత్మజ నీవు దశశిరుని చంపి, యా - ।
దశనున్న చెలిగావు దశదిశలు పొగడ ।
రసికుడ శ్రీ వేంకట రఘువీరుడా నీవు ।
శశిముఖి చేకొంటివి చక్కనాయ పనులు ॥ ॥ ఇదె శిరసు ॥

- - -